మల్లన్న కల్యాణానికి ఎమ్మెల్యే 'పల్లా'కు ఆహ్వానం

చేర్యాల, డిసెంబర్ 18 : ఈ నెల 29న నిర్వహించే కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి కల్యాణోత్సవానికి హాజరుకావాలని కోరుతూ బుధవారం ఆలయ ఈవో బాలాజీ ఆధ్వర్యంలో అర్చకులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మల్లన్న ఆలయ ఈవో ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కల్యాణోత్సవ ఏర్పాట్లు తదితర అంశాలపై ఎమ్మెల్యేతో చర్చించారు.

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించి ఆశీర్వదిస్తున్న అందజేస్తున్న ఈవో

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

గజ్వేల్, డిసెంబర్ 18: సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి బుధవారం గజ్వేల్‌లోని ఆయన కార్యాలయంలో అందజేశారు. అనారోగ్య కారణాలతో దవాఖానల్లో చికిత్సపొందిన అనంతసాగర్ గ్రామానికి చెందిన చింతకుంట యాదగిరికి 33వేలు, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కొంతం కవితకు 84 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. నాయకులు రమేశ్, ప్రవీణ్, కృష్ణ, నర్సింహులు ఉన్నారు.

మర్కూక్‌లో..

మర్కూక్, డిసెంబర్18 : మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన పెద్ద బోయిన మైత్రి ఇటీవల అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందారు. సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, రూ.60 వేలు మంజూరైయ్యాయి. బుధవారం బాధిత కుటుంబానికి మాజీ ఎంపీపీ పాండుగౌడ్ అందజేశారు. మహేశ్, కరుణాకర్, సుధాకర్, శ్రీనివాస్, మల్లేశ్, తదితరులు, పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులనుఅందజేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

ఆర్వీలకు వేతనాలు చెల్లించాలి

గజ్వేల్, డిసెంబర్ 18: మన్సిపాలిటీలో పని చేస్తున్న ఆర్వీలకు జీవో 60 ప్రకారం కనీస వేతనాలను చెల్లించాలని కోరుతూ తెలంగాణ మెప్మా ఆర్వీల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సుభద్ర కోరారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ నర్సయ్యకు వినతిపత్రం అందజేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించేలా చొరవ చూపాలన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, కల్పన, పద్మ, ఫాతిమా, మనోహరి, లావణ్య, సుధారాణి, జ్యోతి, నేతలు పాల్గొన్నారు.

పోస్టాఫీసు తరలింపు నిలిపివేయాలి

పోస్టల్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చేర్యాల, డిసెంబర్ 18 : మండలంలోని ముస్త్యాల గ్రామంలో కొనసాగుతున్న సబ్ పోస్టాఫీసు కార్యాలయాన్ని తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వెంటనే వాటిని నిలిపివేయాలని కోరుతూ గ్రామ నాయకులు బుధవారం సంబంధిత శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలో పోస్టల్ ద్వారా 700 మంది వివిధ రకాల పింఛన్లు పొందుతున్నారని, వీటితో పాటు పోస్టల్ సేవలు అందుతున్నాయన్నారు. పది గ్రామాల ప్రజలకు సదరు కార్యాలయం నుంచి సేవలు అందుతున్నాయని దానిని తొలిగించడం మానుకోవాలని వారు సూచించారు.

ఎల్లమ్మ చెరువు కాల్వ పనులకు నిధుల కేటాయింపు

హుస్నాబాద్‌టౌన్, డిసెంబర్ 18 : హుస్నాబాద్ ఎల్లమ్మచెరువు కాల్వపనుల్లో చెత్తాచెదారం తొలిగించడానికి రూ. 3.96 లక్షలు కేటాయిస్తూ మున్సిపల్ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించినట్లు మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజితావెంకన్న తెలిపారు. మున్సిపల్ సాధారణ సమావేశం బుధవారం నూతన కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పలు అంశాలపై ఏకగ్రీవంగా తీర్మానాలు చేసినట్లు వివరించారు. మున్సిపల్ సమావేశంలో తమ వార్డులో విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా విద్యుత్ స్తంభాలను వేశారని మళ్లీ వాటిని తొలిగించారని దీనిపై అధికారులు సమాధానం ఇవ్వడంలేదని కౌన్సిలర్ వల్లపు రాజు, వాల సుప్రజ ప్రశ్నించారు. వార్డులో స్తంభాలు ఎందుకు తొలిగించారో కౌన్సిలర్లకు చెప్పలేదని, ఇది సరైన పద్ధతికాదని వారు అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పలు అంశాలపై అధికారులు ఇచ్చిన సమాధానం సరిగా లేదంటూ పలువురు కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

మహిళలకు ఉచిత శిక్షణ

సిద్దిపేట కమాన్, డిసెంబర్ 18 : మహిళలు ఆర్థికంగా నిలదొక్కునేందుకు శిక్షణ ఉపయోగకరంగా ఉంటుందని ప్రగతి ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సిద్దిపేట సంస్థ అధ్యక్షురాలు వడ్డేపల్లి స్వరూపరాణి అన్నారు. బ్యూటీషియన్, మగ్గం వర్క్, టైలరింగ్‌లో సంస్థ ద్వారా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 24 తేదీ నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు. కేవలం 30 రోజుల్లోనే కోర్సు పూర్తి చేసుకుని సర్టిఫికెట్‌ని పొందాలన్నారు. ఆసక్తి గల మహిళలు ఆధార్ జిరాక్స్, 2 ఫొటోలతో సిద్దిపేటలోని కార్యాలయంలో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 9885885262, 9491995033 సంప్రదించవచ్చన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యాన వర్సిటీ వీసీ డాక్టర్ రాజిరెడ్డి

చేర్యాల కవికి ఘన సన్మానం

చేర్యాల, డిసెంబర్ 18 : శ్రీశ్రీ కళా వేదిక (అంతర్జాతీయ సాహితీ సంస్థ, ఐఎస్‌వో గుర్తింపు) ఆధ్వర్యంలో శతాధిక కవి సమ్మేళనం ప్రముఖ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీగురు రాఘవేంద్ర స్వామి వారి సన్నిధిలో బుధవారం జరిగింది. శతాధిక కవి సమ్మేళనానికి చేర్యాలకు చెందిన కవి ఉప్పల ప్రభాకర్ హాజరై పద్యపఠనం చేయడంతో ఆహుతులను అకట్టుకుంది. వివిధ రాష్ట్రాల నుంచి కవులు పాల్గొన్న శతాధికకవి సమ్మేళనంలో చేర్యాలకు చెందిన కవి ప్రభాకర్ సన్మానం పొందడంతో చేర్యాల రచయిత సంఘం కవులు రామచంద్రమూర్తి, కాంతికృష్ణ, ఎలికట్టె అయిలయ్య, రామాంజనేయులు, జనార్దన్, ఆకునూరు పాఠశాల హెచ్ఎం అయిలయ్య అభినందనలు తెలిపారు.

కర్నూలులో సన్మానం పొందుతున్న కవి ప్రభాకర్

నూతన వంగడాలను అభివృద్ధి చేయాలి

ములుగు, డిసెంబర్ 18 : అన్ని రకాల కూరగాయలు సంవత్సరం పొడుగునా రైతులకు అందుబాటులో ఉండేలా నూతన వంగడాలను అభివృద్ధి చేయాలని ఉద్యాన వర్సిటీ వీసీ డాక్టర్ రాజిరెడ్డి అన్నారు. మండల కేంద్రం ములుగులోని కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో బుధవారం వర్సిటీ విస్తరణ సంచాలకులు డాక్టర్ విజయ ఆధ్వర్యంలో నిర్వహించిన కూరగాయల అంటు మొక్కల ఉత్పత్తి, దిగుబడుల శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రాబోయే రోజుల్లో కృషి విజ్ఞాన కేంద్రాల్లో కూరగాయల అంటు మొక్కలను ఉత్పత్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రభాకర్‌రెడ్డి, శాస్త్రవేత్తలు నటరాజు, డాక్టర్ ఏఆర్‌రెడ్డి, వర్సిటీ అధికారులు ఉన్నారు.

ప్రేమ.. పెండ్లి.. అంతలోనే ఆత్మహత్య

జగదేవపూర్, డిసెంబర్ 18 : రెండు నెలల క్రితం ఇన్‌స్టాలో కలిసిన యువతి, యువకుడి పరిచయం ప్రేమగా ఏర్పడి 20 రోజుల క్రితం పెండ్లికి దారి తీసింది. కానీ, వారిద్దరి మధ్య అంతలోనే ఏం జరిగిందో తెలియదు కానీ, ప్రేమించి పెండ్లి చేసుకున్న యువతి అత్తవారింట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈఘటన సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం పీర్లపల్లిలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. జగదేవ్‌పూర్ మండలం పీర్లపల్లి గ్రామానికి చెందిన ఎర్ర భిక్షపతి, సత్తమ్మల కుమారుడు దయాకర్ హైదరాబాద్‌లో క్యాబ్ డ్రైవర్. నిజామాబాద్ జిల్లా మోసర మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఫోక్ సింగర్ శృతి (26)తో దయాకర్‌కు సోషల్ మీడియా ఇన్‌స్టాలో పరిచయమయ్యింది. వీరి పరిచయం కాస్త ప్రేమగా మారడంతో నెల రోజుల కింద దయాకర్ శృతిని సొంత గ్రామం పీర్లపల్లి తీసుకువచ్చాడు. దయాకర్ కుటుంబీకులను ఒప్పించి పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్నాడు. వీరి వివాహానికి శృతి కుటుంబ సభ్యులు బంధువులు ఎవరూ హాజరుకాలేదు. బుధవారం గ్రామంలో దయాకర్ దగ్గరి బంధువుల దశదినకర్మ ఉండటం తో కుటుంబ సభ్యులంతా అక్కడికి వెళ్లినట్లు తెలిసింది. ఇంట్లోనే ఉన్న శృతి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. దశదినకర్మ కార్యక్రమానికి శృతి ని తీసుకు వెళ్దామని ఇంటికి వెళ్లిన దయాకర్ డోర్ తీసేసరిగా శృతి విగతజీవిగా ఉంది. మృతదేహాన్ని కిందకు దించి మృతురాలు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న శృతి తల్లితండ్రులు కుటుంబ సభ్యులు శృతిని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. అప్పటికే సమాచారం అందుకున్న పోలీసులు మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బహుమతులు అందజేత

చేర్యాల, డిసెంబర్ 18 : మండలంలోని నాగపురి ఉన్నత పాఠశాలలో ఆంగ్లంలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు బుధవారం బహుమతులు అందజేశారు. హెచ్ ఎం. ఎలికట్టె అయిలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు అందే విజయ్ కుమార్ 50 మంది విద్యార్థులకు డ్రాయింగ్ బుక్స్, కలర్ పెన్సిల్స్, క్రయాన్స్, వాటర్ స్కేచెస్, ఆంగ్లభాష డిక్షనరీలు పంపిణీ చేశారు. వంట కార్మికులకు దుప్పట్లు అందజేశారు.

నారు దశలో సస్యరక్షణ చర్యలు తప్పనిసరి

తొగుట, డిసెంబర్ 18 : వరి నారు దశలో సస్యరక్షణ చర్యలు తప్పనిసరి అని వ్యవసాయ అధికారి నాగార్జున అన్నారు. పెద్దమాసాన్‌పల్లి, బండారుపల్లి గ్రామాల్లో బుధవారం వరి నారు మడులను సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి నాగార్జున మాట్లాడుతూ నారు దశలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి అని రైతులకు సూచించారు.

యువత చేతిలోనే దేశ భవిష్యత్

మిరుదొడ్డి, డిసెంబర్ 18 : పాశ్చాత్య దేశాల మాయలో పడి యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని కార్తిక ఫౌండేషన్ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ వ్యవస్థాపక చైర్మన్ తోట కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కాసులాబాద్‌లో టూ కే రన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య తిథిగా హాజరైన కత్తి కార్తిక మాట్లాడారు. మాజీ సర్పంచ్ తుమ్మల బాల్‌రాజు, మాజీ ఏసీఎం చైర్మన్ సత్యనారాయణ, నేతలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకురాలు కత్తి కార్తిక

మంచి మార్కులు సాధించాలి

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్18 : పదో తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించేందుకు విద్యార్థులు కష్టపడి చదవాలని మద్దూరు మండల విద్యాధికారి వరదరాజు అన్నారు. బుధవారం మద్దూరు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శ్రీ షిర్డీ సాయిబాబా టెంపుల్ ట్రస్ట్ హైదరాబాద్ సహకారంతో తవిటి భూమయ్య పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. విద్యార్థులకు స్టడీ అవర్స్‌లో స్నాక్స్‌ను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.హెచ్ఎం చంద్రశేఖర్‌శర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగు లాభదాయకం

మర్కూక్, డిసెంబర్ 18 : ఆయిల్‌పామ్‌తోనే అధిక లాభాలు పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారిణి రాధిక, జిల్లా పట్టు, ఉద్యానవనశాఖ అధికారి సువర్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మర్కూక్‌లోని రైతు వేదికలో రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగు చేపట్టడం వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందన్నారు. అనంతరం మర్కూక్‌లో ఆయిల్‌పామ్ పంటను పరిశీలించారు. కార్యక్రమం లో ఏడీఏ అనిల్, ఏఓ వసంతరావు, ఏఈవోలు పాల్గొన్నారు.

మర్కూక్‌లో ఆయిల్‌పామ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

పేదలకు విద్య, వైద్యం అందించాలి

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 18 : పేదలకు విద్య వైద్యం,ఉపాధి భూమి, నివాసం కల్పించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బోయిని సదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట ముస్తాబాద్ చౌరస్తాలో ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల కనీస అవసరలను కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆమరణ నిరాహార దీక్షను నిర్వహించారు. ప్రభుత్వం దిగి వచ్చేవరకు నిరాహార దీక్షలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నేతలు జ్యోతి, వెంకట ప్రసన్న, రాజు, చందు, ఎల్లయ్య, తదితరులు ఉన్నారు.

పండ్లతోటల సాగుపై దృష్టిసారించాలి

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 18 : పండ్ల తోటల సాగుపై రైతులు దృష్టిసారించాలని మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్ అన్నారు. బుధవారం మద్దూరు మండలంలోని లద్నూర్‌లో ఈజీఎస్‌లో భాగంగా సాగు చేసిన మామిడి మొక్కలను ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పండ్లతోటల సాగుతో రైతులకు అధిక లాభాలు ఉన్నయని, ప్రభుత్వం పండ్ల తోటల సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఈసీ పరశురాములు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ పరశురాములు, తదితరులు ఉన్నారు.

జాతీయ మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

బెజ్జంకి, డిసెంబర్ 18 : హైదరాబాద్‌లో జనవరి నెల 5,6,7 తేదీల్లో జరిగే అఖిల భారత దళిత హక్కుల ఉద్యమ జాతీయ మహాసభల కరపత్రాలను సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేశ్, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కరపత్రం ఆవిష్కరించిన వారిలో నాయకులు సంగెం మధు, రొడ్డ చరణ్, కృష్ణ, లక్ష్మణ్, పోచయ్య, కిష్టయ్య ఉన్నారు.

ఆర్థికసాయం

గజ్వేల్, డిసెంబర్ 18 : మున్సిపల్ పరిధిలోని మూడో వార్డుకు చెందిన సర్సిరాజు మృతిచెందిన విషయం తెలుసుకున్న లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్, వార్డు కౌన్సిలర్ మార్కంటి కనకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో శ్రీరామ్ మల్లేశం, కాటు కల్యాణ్, భిక్షపతి, పోచయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే

కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్, డిసెంబర్ 18: హుస్నాబాద్ పట్టణంలో సునీత-లక్ష్మణ్ ఇంట్లో బుధవారం జరిగిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా కేక్ కేట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, మాజీ జడ్పీటీసీ బీలూనాయక్, మార్కెట్ మాజీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎండీ అన్వర్, నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి, కౌన్సిలర్ బొజ్జ హరీశ్, కో-ఆప్షన్ సభ్యుడు అయిలేని శంకర్‌రెడ్డి, నాయకులు మ్యాక నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మట్టి తవ్వకాలను అధికారులు అడ్డుకోవాలి

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 18 : మద్దూరు మండలంలోని వంగపల్లి ఎల్లమ్మ కుంట నుంచి చేపట్టిన అక్రమంగా మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని మాజీ ఎంపీటీసీ కూరెళ్ల రాజుగౌడ్ బుధవారం డిమాండ్ చేశారు. నాలుగు రోజులుగా ఎల్లమ్మకుంట కాంట్రాక్టర్ మట్టిని తీస్తున్నట్లు సమాచారం అందుకొని ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని మట్టి తవ్వకాలను అడ్డుకున్నారు. అధికారులు కొంతమంది ఒత్తిళ్లకు తలొగ్గి మట్టి తవ్వకాలకు అనుమతులు ఉన్నాయని మరుసటి రోజు చెప్పడం శోచనీయమన్నారు. అధికారులు కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై మట్టి తవ్వకాలను ప్రారంభిస్తే గ్రామస్తులతో కలిసి అడ్డుకోనున్నట్లు హెచ్చరించారు.

జైలును సందర్శించిన జడ్జి

సిద్దిపేట టౌన్,డిసెంబర్ 18 : ఖైదీలకు జైల్లో మెరుగైన వసతులను కల్పించాలని జడ్జి స్వాతిరెడ్డి సూచించారు. సిద్దిపేట జిల్లా జైలును బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఖైదీలకు కల్పిస్తున్న వసతులను జైలర్ వికాస్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం వండిన వంటలను రుచి చూశారు. ఖైదీలు సప్రవర్తనతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో శరత్‌బాబు, వెంకటేశ్, రాజ్యలక్ష్మి, శ్రావణి, లక్ష్మినర్సయ్య పాల్గొన్నారు.

జైలు సందర్శనలో జడ్జి స్వాతిరెడ్డి

కల్తీ కల్లు అమ్మితే కఠిన చర్యలు : సీఐ

మర్కూక్, డిసెంబర్ 18 : కల్తీ కల్లు విక్రయిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని డీటీఎఫ్ సీఐ శ్రీధర్ హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని కర్కపట్లలో కల్లు దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనాలు కలిపి కల్తీ కల్లు విక్రయించే వారిపై పీడీ యాక్టు, ఆబ్కారీ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గంలోని కల్లు విక్రయించే అన్ని దుకాణాలను తనిఖీ చేసి ప్రతి నెలా నివేదిక పంపాలని ఆబ్కారీ ఎస్ ఐలకు అదేశించారు. అనంతరం కల్లు నిర్వహణకు సంబంధించిన లైసెన్స్‌లను తనిఖీ చేసి కల్లు యజమానులు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరి రాజు కుటుంబానికి చేయూత

మిరుదొడ్డిలో ఆర్థిక సాయంతో పాటు బియ్యం అందజేస్తున్న కాస కిష్టయ్య

తొగుట : వెంకట్రావుపేటలో ఆర్థిక సాయం అందజేస్తున్న జీడిపల్లి రాంరెడ్డి

మిరుదొడ్డి, డిసెంబర్ 18 : మండల కేంద్రానికి చెందిన కుమ్మరి రాజు అనే యువకుడు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం బీఆర్ఎస్ మండల నాయకుడు కాస కిష్టయ్య మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయంతో పాటు బియ్యం అందజేశారు. బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు ధర్మారం బాబు, నాయకులు మల్లయ్య, కనుకయ్య, మల్లేశం, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

తొగుటలో..

తొగుట, డిసెంబర్ 18 : గుండె పోటుకు గురై వెంకట్రావుపేటకు చెందిన బొగ్గుల రాజు (27) మృతిచెందడం బాధాకరమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన యువరైతు బొగ్గుల రాజు (27) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. మంగళవారం అర్థరాత్రి అనారోగ్యానికి గురి కావడంతో లక్ష్యక్కపల్లిలోని ఆర్వీఎం దవాఖాన కు తరలించారు. చికిత్స జరుగుతున్న క్రమం లో పలుమార్లు గుండె పోటు రావడంతో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు బండారు స్వామిగౌడ్, సూతారి రాములు, గంగోళ్ల అంజయ్య, ఎంగలి రాములు, లక్ష్మణ్, కంకణాల స్వామి, కనకరాజు, ఎంగలి రాజు, సూతారి ఆంజనేయులు, లక్ష్మణ్, మిద్దె సురేశ్, రాంబాబు తదితరులు ఉన్నారు.

దొంగతనం కేసులో ఏడాది జైలు

గజ్వేల్, డిసెంబర్ 18: మోటర్ సైకిల్ దొంగతనం కేసులో నేరస్తుడికి ఏడాది జైలు శిక్ష పడినట్లు సీఐ సైదా తెలిపారు. జగిత్యాల పట్టణంలోని జాంబాగ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ అక్తర్ జనవరిలో పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ సమీపంలో మోటర్ సైకిల్‌ను దొంగించాడు. పోలీస్ సిబ్బంది చాకచక్యంతో దొంగను పట్టుకోగా, అతడిని రిమాండ్‌కు తరలించిన అనంతరం చార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖాలు చేశారు. బుధవారం కేసు విచారణ అనంతరం నేరస్తుడికి ఏడాది పాటు కఠిన కారాగార శిక్షను అడిషినల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక విధించినట్లు తెలిపారు. కేసును చేధించిన పోలీస్ సిబ్బందిని సీపీ అనురాధ అభినందించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

సిద్దిపేట, డిసెంబర్ 18 : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని గాడిచర్లపల్లికి చెందిన పూసల వెంకటేశం దౌల్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించారు. ఇటీవల దౌల్తాబాద్ నుంచి గజ్వేల్‌కి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 2007కు చెందిన అతడి బ్యాచ్ అండగా నిలిచారు. ఉమ్మడి మెదక్ జిల్లా, కల్యాణి డ్యాం పోలీస్ ట్రైనింగ్ కాలేజీ తిరుపతిలో ట్రైనింగ్ చేసిన 2007 బ్యాచ్‌కి చెందిన పోలీస్ కానిస్టేబుళ్లు, ఎస్సైలు, సీఐలు కలిసి వెంకటేశం కుటుంబ సభ్యులకు రూ. 4 లక్షలను వెంకటేశం ఇద్దరు పిల్లలపై డిపాజిట్ చేసి మానవత్వాన్ని చాటారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన కానిస్టేబుళ్లు 20 మంది, పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న బ్యాచ్‌మేట్స్

ఇసుక డంపు సీజ్

బెజ్జంకి, డిసెంబర్ 18: మండలంలోని గాగిల్లాపూర్ మోయతుమ్మెద వాగు నుంచి ట్రాక్టర్‌తో అక్రమంగా ఇసుక తరలించి, బెజ్జంకిలో నిల్వ ఉంచిన సుమారు పది ట్రాక్టర్ల ఇసుక డంప్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు. ట్రాక్టర్‌పై కేసు నమోదు చేశామని, మండలంలో అక్రమంగా ఇసుక తరలించిన, నిల్వ ఉంచిన కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

బైక్ అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 18 : బైక్ అదుపు తప్పి కిందపడటంతో ఇరువురికి గాయాలైన సంఘటన బుధవారం కొండపాక మండలంలోని దుద్దెడ అంబేద్కర్ చౌరస్తా సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ అక్బర్, మహ్మద్ రియాన్ సిద్దిపేటలో బంధువు అంత్యక్రియలకు హైదరాబాద్ నుంచి సిద్దిపేటకు బైక్‌పై వస్తున్న క్రమంలో దుద్దెడ అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి కిందపడటంతో ఇరువురికి గాయాలయ్యాయి. ఘటన సమాచారం అందుకున్న కొండపాక 108 అంబులెన్స్ సిబ్బంది